

వెంకటయ్యకు అవార్డును అందిస్తున్న కిట్స్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు

# 'కిట్స్' పూర్వ విద్యార్థినికి బెస్ట్ ప్రాజెక్టు అవార్డు

**భీమారం:** కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థిని ఆవుల యామిని బెస్ట్ స్టూడెంట్ ప్రాజెక్టు అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డు కింద గోల్డ్‌మెడల్, రూ.5 వేల నగదును శుక్రవారం కాలేజీలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రావు యామిని తండ్రి వెంకటయ్యకి అందచేశారు. కాలేజీలో ఈసీఈ 2013–17 బ్యాచ్ చెందిన యామిని 'ఐ మానిటరింగ్ బేస్డ్ మోషన్ కంట్రోల్ వీల్‌చైర్ ఫర్ క్వాడ్రిప్లెజిక్స్' అంశంపై ప్రాజెక్టు తయారు చేసినందుకుగాను అవార్డుకు ఎంపిక చేశారు. కాగా ఈ ప్రాజెక్టుకు గైడ్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ వీ రాజు వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు కృష్ణమూర్తి, శ్రీకాంత్, ఈసీఈ విభాగాధిపతి రఘోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ అర్బన్



## కిట్స్ విద్యార్థినికి టీసీయస్ చెస్ట్‌ప్రాజెక్ట్ అవార్డు మెడల్

భీమారం, మే 11, మనంన్యూస్ః వరంగల్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీస్ వార్డు బెస్ట్ స్టుడెంట్ ప్రాజెక్ ఆవార్డు గ్రోహిత ఆవుల యామిని వెంక టయ్య కిట్స్ ప్రిన్సిపాల్ ప్రోపెసర్ పి.వెంకటేశ్వర్లు దృవీకరణ పత్రము, గోల్డ్‌మెడల్, నగదు బహుమతి 5000/- రూపా యలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెస ర్ పి.వెంకటేశ్వర్లు రావు మాట్లాడుతూ యామిని ఉద్యోగ శిక్షణ లో ఉన్నందున వారి తండ్రి పి. వెంకటయ్య మెడల్ అందజేశాయని తెలిపారు. ఈ అమ్మాయి బి.మానిటనింగ్ బేస్‌డ్ మోషన్ కరెట్రల్ వీల్ ఛైర్ ఫడ్ క్యాడ్రి ప్లెజిక్స్ అనే అంశం పై ప్రాజెక్ట్ చేసిన ఈ వీల్ ఛైర్ ఫిజికల్లీ చాలెంజేడ్ వారి కంటికి కెమెరా పీన్‌ను పెట్టిన ట్లైతే కంటి చూపును ఆధారం చేసుకొని వీల్ ఛైర్ వారు అనుకున్న ప్రదేశానికి చేర వేస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ గైడ్ వి.రాజు అసి స్టెంట్ ప్రొఫెసర్ ఈసిఈ కౌన్సిలింగ్ కమిటి ఛైర్మన్ ప్రొఫెసర్ యన్. కృష్ణ మూర్తి ట్రైనింగ్ర్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ పబ్బ శ్రీకాంత్ మాయిని తండ్రి ఎ. వెంకటయ్య ఎహెఓడి ఈ సిఈ ప్రొఫెసర్ జి. రఘోత్తమ రెడ్డి, పి.ఆర్.వో. వారు పాల్గోన్నారు.